بسم اللہ الرحمٰن الرحیم   نحمدہٗ ونصلی علیٰ رسولہ الکریم   وعلیٰ عبدہ المسیح الموعود

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 03.05.2019 (Telugu)**

# ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరుల సద్గుణముల ఆసక్తికర ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 03.05.2019 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేడు నేను ప్రస్తావించనున్న మొదటి బ్రిది అనుచరుని పేరు హ్రజత్ ఉబైద్ బిన్ అబూ ఉబైద్ అన్సారి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి హ్రజత్ ఉబైద్ బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములలో పాల్గొనిరి.

రెండవ అనుచరులు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ నూమాన్ బిన్ బల్దమహ్. హ్రజత్ అబ్దుల్లాహ్ తాతా పేరు బల్దమహ్ లేదా బల్జమహ్ అని చెప్తుతారు. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ నూమాన్ అన్సార్‌లోని వ్యక్తి. వీరు హ్రజత్ అబూఖతాదహ్‌కు చిన్నాన వరుస సోదరులు. బదర్, ఉహద్‌లో పాల్గొను అనుగ్రహము వీరికి లభించినది.

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమైర్. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమైర్ బనూ జదారహ్ తెగకు చెందినవారు. వీరు బదర్ యుద్ధములో పాల్గొనిరి.

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హ్రజత్ అమర్ బిన్ హారిస్. హ్రజత్ అమర్ బనూ హారిస్ తెగకు చెందినవారు. హ్రజత్ అమర్ ఆరంభములోనే మక్కాలో వుండగానే ఇస్లాం స్వీకరించిరి. ద్వితీయ ఎబిసీనియా ప్రస్థానములో వీరు పాల్గొనిరి. బదర్ యుద్ధములో పాల్గొను అనుగ్రహము వీరికి లభించెను.

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ కాబ్. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ కాబ్ బదర్ యుద్ధములో పాల్గొనిరి. బదర్ యుద్ధము రోజున యుద్ధములో శత్రువులు వీడిన సామాగ్రిపై ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని పర్యవేక్షకునిగా నియమించిరి. మరికొన్ని సందర్భములలో కూడ వీరికి నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఐదవ ధన భాగముపై పర్యవేక్షకులుగా బాధ్యతలు నిర్వహించే అనుగ్రహము లభించినది. వీరు బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములతో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వీరు మదీనాలో హ్రజత్ ఉస్మాన్ ఖిలాఫత్ హయాంలో హిజ్రి 33వ సం॥లో మృతి చెందిరి. వీరి జనాజ నమాజ్ హ్రజత్ ఉస్మాన్ చదివించిరి. వీరి ఉర్ఫ్ అబూహారిస్‌తో పాటు అబూ యహ్యా కూడ చెప్తుంటారు.

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఖైస్. వీరు బనూ నజ్జార్ తెగకు చెందినవారు. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఖైస్ బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. ఒక కథనము ప్రకారము వీరు ఉహద్ యుద్ధములో అమరులైరి. మరో కథనము ప్రకారము వీరు ఉహద్ యుద్ధములో అమరులు కాలేదు. అన్ని యుద్ధములలో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హ్రజత్ ఉస్మాన్ ఖిలాఫత్ హయాంలో వీరు మృతి చెందిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. చరిత్ర పుటల్లో కొన్ని సార్లు విభేదాలు తలెత్తుతాయి. అందుకే నేను ప్రస్తావిస్తాను.

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హ్రజత్ సల్మా బిన్ అస్లమ్. బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వీరు బదర్ యుద్ధములో సాయిబ్ బిన్ ఉబైద్, నూమాన్ బిన్ అమర్‌ను బంధించిరి. హ్రజత్ సల్మా బిన్ అస్లమ్ హ్రజత్ ఉమర్ ఖిలాఫత్ హయాంలో ఫిరాత్ నది ఒడ్డున జరిగిన జిస్ర్ యుద్ధములో అమరులైరి. మృతి చెందినప్పుడు వీరి వయసు 38 సం॥లు అని చెప్తారు. అల్లామా నూరుద్దీన్ హల్బి సుప్రసిద్ధ పుస్తకము సీరత్ హల్బియహ్‌లో బదర్ యుద్ధము సందర్భమున ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిమల గురించి ఇట్లు ప్రస్తావన గలదు. బదర్ యుద్ధములో హ్రజత్ సల్మా బిన్ అస్లమ్ ఖడ్గము విరిగినప్పుడు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఒక ఖర్జూర కర్ర ఇచ్చి దీనితో యుద్ధము చేయమని అనిరి. హ్రజత్ సల్మా బిన్ అస్లమ్ ఆ కర్రను తమ చేతిలో తీసుకోగానే అదొక పదునైన ఖడ్గముగా మారెను. అనంతరం అది వారి వద్దనే వుండిపోయెను.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయాలని మక్కా అవిశ్వాసులు కుట్ర పన్నిరి. దీని గురించి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. అహ్జాబ్ యుద్ధము వలన ఎదురైన అవమానము, అపజయము పదే పదే గుర్తుకొచ్చి మక్కా ఖురైషీలకు తీవ్ర ఆగ్రహము కలిగించుచుంబెను. ఈ మానసిక వేదనను ఎక్కువగా మక్కా నాయకుడైన అబూసుఫ్యాన్ ఎదుర్కొంటుండెను. అతడు అహ్జాబ్ యుద్ధములో ప్రత్యేకంగా అవమానమును ఎదుర్కొనెను. కొంత కాలము వరకు ఈ మానసిక ఆందోళనలో అబూసుఫ్యాన్ మనసులోనే మదనపడెను. కాని తుదకు దానిని అతడు భరించ లేక బహిర్గతమై, ఆ మానసిక వేదన అగ్ని జ్వాలలు బయటపడడం మొదలయ్యెను. ఒక రోజు అవకాశము చూసుకొని అబూసుఫ్యాన్ తన మాట నమ్మే కొందరు ఖురైష్ నవయువకలతో ఇట్లనెను. మదీనాకు వెళ్ళి రహస్యంగా ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హత్య చేయు యువకుడు మీలో ఎవరైనా వున్నారా? ముహమ్మద్ రక్షణ లేకుండానే మదీనా వీధులలో విహరించుచున్న విషయము మీకు తెలుసా? ఆ నవయువకులు ఈ విషయమును విని ఇతరులకు అందించిరి. కావున ఇంకా కొన్ని రోజులు గడవక ముందే ఒక గ్రామీణ నవయువకుడు అబూసుఫ్యాన్ వద్దకు వచ్చి ఇట్లనెను. నేను మీ అభిప్రాయమును విన్నాను. ఇందుకు నేను సిద్ధముగా యున్నాను. నేనొక గట్టి మనసు కలిగిన, దృఢమైన మనిషిని. నేను వేగంగా పదునైన దాడి చేయగలను. ఈ పనికి నన్ను నియమించి, నాకు సహాయము చేసినచో నేను ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హత్య చేయు ఉద్దేశముతో వెళ్లుటకు సిద్ధముగా యున్నాను. మదీనా దారి గురించి నాకు మంచి అనుభవమున్నది. అబూసుఫ్యాన్ చాలా ఆనందపడి ఇప్పుడు మాకు కావలసిన వ్యక్తి లభించెనని అభిప్రాయపడెను. కావున అబూసుఫ్యాన్ అతనికి వేగంగా నడిచే ఒక ఒంటె, ప్రయాణ సామాగ్రి ఇచ్చి ఈ రహస్యము బహిర్గతము కాకూడదని గట్టిగా చెప్పి అతన్ని సాగనంపెను.

అతడు మక్కా నుండి బయలు దేరి పగలు దాక్కొంటూ రాత్రి ప్రయాణము చేయుచు మదీనాకు ఆరవ రోజున చేరెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి వాకడు చేయుచు నేరుగా బనీ అబ్దుల్ అష్హల్ తెగలోని మస్జిద్‌నకు చేరెను. అప్పుడక్కడ వారు సల్లల్లాహు అలైహి వసల్లం యుండిరి. ఇతడు మస్జిద్‌లోనికి ప్రవేశించగానే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతన్ని తన వైపు వస్తుండగా చూచి ఈ వ్యక్తి దురుద్దేశముతో వచ్చుచున్నాడని అనిరి. ఈ పదములు విని అతడు మరింత వేగంగా వారి వైపు వచ్చెను. కాని ఒక అన్సారి నాయకుడు అసద్ బిన్ హజీర్ వెంటనే లేచి అతన్ని పట్టుకొనిరి. అతన్ని బంధించిన తర్వాత నీవెవరివి? ఏ ఉద్దేశము తో ఇక్కడికి వచ్చినావో నిజంగా చెప్పమని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించిరి. అప్పుడతడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు మొత్తం విషయము చెప్పి అబూసుఫ్యాన్ ఇంత బహుమానము ఇస్తానని వాగ్దానము కూడ చేసెనని తెలిపెను. అనంతరం ఆ వ్యక్తి మదీనాలో కొన్ని రోజులు బస చేసి ఇష్టపూర్వకంగా ఇస్లాంలో చేరెను. అబూసుఫ్యాన్ పన్నిన హత్యా కుట్ర వలన మక్కా వారి ఉద్దేశములు, కదలికల గురించి మరింత ఎక్కువగా సమాచారము సేకరించాల్సిన అవసరమున్నదని స్పష్టమైనది. ఈ కారణము వలన వారు సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఇద్దరు అనుచరులు అమర్ బిన్ ఉమయ్యహ్ జమ్రీ, సల్మా బిన్ అస్లమ్‌ను మక్కా వైపు పంపి అబూసుఫ్యాన్ హత్యా కుట్ర, అతని గత హత్యా ప్రయత్న చర్యలను దృష్టిలో వుంచుకొని అవకాశము లభించినచో ఈ యుద్ధ శత్రువును హతమార్చుటకు వారు అనుమతించిరి. కాని ఉమయ్యహ్, సల్మా బిన్ అస్లమ్ మక్కా చేరుకోగా ఖురైష్‌లకు ఈ విషయము తెలిసిపోయినది. కావున వీరు ప్రాణాలు కాపాడుకొని మదీనాకు తిరిగి చేరుకొనిరి. మార్గమధ్యలో వారికి ఇద్దరు ఖురైష్ పరిశోధకులు (జాసూస్)లు తారస పడిరి. ముస్లిముల కదలికల గురించి సమాచారము తీసుకొని, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థితి గతుల గురించి కూడ సమాచారము తీసుకొని రావలెనని ఖురైష్‌లు పంపించిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ కుట్ర కూడ ఖురైష్ పన్నిన మరో హత్యా ప్రయత్న కుట్ర కావచ్చును. వీరు సమాచారము సేకరించుటకు వచ్చినవారని ఉమయ్యహ్, సల్మా బిన్ అస్లమ్‌నకు తెలిసెను. కావున వారు ఈ పరిశోధకులపై దాడి చేసిరి. వారు కూడ ఎదురుదాడికి దిగిరి. ఈ యుద్ధములో ఒక పరిశోధకుడు హతమయ్యెను. రెండవ వ్యక్తిని వారు బంధించి తమతో పాటు మదీనాకు తీసుకొచ్చిరి. హజ్రత్ ఉమ్మె అమ్మారహ్ ఇట్లు ఉల్లేఖించిరి. హుదైబియహ్ రోజున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూర్చొనివుండగా హజ్రత్

ఇబాద్ బిన్ బిష్ర్, హ|జ్రత్ సల్మా బిన్ అస్లమ్ ఇద్దరు రక్షణ కవచములు ధరించి నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు రక్షణగా నిలిచివున్నట్లు నేను చూచితిని. ఖురైష్ దూత సుహైల్ బిన్ అమర్ గట్టిగా మాట్లాడినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమక్షములో నిదానంగా మాట్లాడాలని వీరిద్దరు అతన్ని వారించిరి. ఈ సందర్భమున వారిద్దరు చేసిన ప్రత్యేక సేవను ఇక్కడ ప్రస్తావించబడెను.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హ|జ్రత్ అఖ్బా బిన్ ఉస్మాన్. హ|జ్రత్ అఖ్బా, వారి సోదరుడు హ|జ్రత్ సాద్ బిన్ ఉస్మాన్ బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొను అనుగ్రహము పొందిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హ|జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సహల్. వీరు బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములలో పాల్గొనిరి. ఖందక్ యుద్ధములో వీరు అమరులైరి. మదీనా నుండి 8 మైళ్ల దూరాన యున్న హమ్‌రావుల్ అసద్ అను ప్రాంతములో సంభవించిన యుద్ధములో హ|జ్రత్ అబ్దుల్లాహ్ పాల్గొనిరని సీరతున్నబీ సల్లల్లాహు అలైహి వసల్లం పుస్తకము సిబ్లుల్ హుదాలో వ్రాసి యున్నది. ఉహద్ యుద్ధములో వీరు, వీరి సోదరుడు తీవ్రంగా గాయపడిరి. హమ్‌రావుల్ అసద్‌నకు చేరాలని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము విని ఈ ఇద్దరు సోదరులు పరస్పరం ఒకరితో మరొకరు ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! మనము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ఈ యుద్ధములో పాల్గొనకపోయినచో మనము ఎంతో కోల్పోయెదము. అనంతరం ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! మనము ప్రయాణించుటకు మన దగ్గర ఎలాంటి వాహనము లేదు. నా వెంట రా మనము నడుచుకొంటూ వెళుదామని హ|జ్రత్ అబ్దుల్లాహ్ అనిరి. కావున వారిద్దరు పడి లేచుచు ప్రయాణం మొదలు పెట్టిరి. హ|జ్రత్ రాఫినకు చాలా బలహీనత కలిగినందున హ|జ్రత్ అబ్దుల్లాహ్ వారిని తమ వీపుపై ఎత్తుకొనిరి. తద్వారా వారు ఇషా సమయమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొనిరి. ఆ రోజు ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అంగరక్షకులుగా హ|జ్రత్ ఇబాద్ బిన్ బిష్ర్ యుండిరి. మీకెందుకు ఇంత ఆలస్యమైనదని ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ప్రశ్నించిరి. వారు తమకు ఎదురైన ఇబ్బందిని తెలిపిరి. బదులుగా వారిద్దరి మేలు కోరుచు వారు సల్లం ఇట్లు ప్రార్థన చేసిరి. మీరిద్దరికి సుదీర్ఘ ఆయువు లభించినచో మీకు అశ్వములు, గాడిదలు, ఒంటెలు వాహనములుగా లభించును. కాని అవి మీరు నడుచుకొంటూ సాగించిన మీ ఈ ప్రయాణము కంటే ఉత్తమము కావు. దీని ఫలితము. శుభములు చాలా అధికం.

హమ్‌రావుల్ అసద్ యుద్ధమునకు కారణములు తెలుపుచు హ|జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. ఉహద్ యుద్ధము తర్వాతి రాత్రిని మదీనా వాసులు ఎంతో భయభ్రాంతులతో గడిపిరి. ఎందుకనగా బాహ్యముగా ఖురైష్ సైన్యము మక్కా వైపు పయణమయ్యెను. కాని ముస్లిములను మోసము చేయుటకు ఇలా చేసివుండవచ్చనే అనుమానము కూడ యుండెను. కావున ఆ రాత్రి మదీనాలో రక్షణ ఏర్పాటు చేయబడెను. ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహమునకు ప్రత్యేకంగా రాత్రంతా రక్షణ ఏర్పాటు చేయబడెను. ఈ అనుమానము కేవలం ఊహాజనితమే కాదని ఉదయం తెలిసిపోయెను. ఎందుకనగా ఖురైష్ సైన్యము మదీనా నుండి కొన్ని మైళ్ల దూరాన విడిది చేసి, ఈ విజయమును అవకాశముగా భావించి మదీనాపై మరల ఎందుకు దాడి చేయకూడదని ఖురైష్ నాయకులు మాట్లాడుకుంటున్నారనే సమాచారము ఫజర్ నమాజ్ కంటే ముందే ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అందినది. మీకు ఒక విజయము లభించినది దీనినే మీరు భాగ్యమని భావించుకొని తిరిగి మక్కా వెళ్ళండి. మీరిప్పుడు తిరిగి మదీనాపై దాడి చేసినచో వారు జీవన్మరణ సమస్యగా భావించుచు ముస్లిములు వీరోచితంగా యుద్ధము చేయుదురు, ఉహద్‌లో పాల్గొనని వారు కూడ ఇప్పుడు రణరంగములో దిగుతారు, కావున మీ విజయమునోటమిగా మారునని కూడ మరికొందరు ఖురైష్ నాయకులు సలహా ఇచ్చుచుండిరి. ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయము తెలిసినందున ముస్లిములు వెంటనే సిద్ధము కావలెనని వారు ఆదేశించిరి. కాని ఉహద్‌లో పాల్గొన్న వారు తప్ప మరెవ్వరు మాతో రాకూడదని కూడ వారు సల్లం ఆదేశించిరి. 8 మైళ్ళ దూరము ప్రయాణించి వారు సల్లల్లాహు అలైహి వసల్లం హమ్‌రావుల్ అసద్‌నకు చేరుకొనిరి. అక్కడ ఇద్దరు ముస్లిముల శవములు పడియుండెను. వారు సల్లం ఆ ఇద్దరిని కలిపి ఒకే సమాధిలో పెట్టించి అక్కడే బసకు ఏర్పాట్లు చేసుకొని వివిధ చోట్ల అగ్ని రాజేయాలని ఆదేశమిచ్చిరి. చిటికెలోనే ఆ మాదైనాములో 500 చోట్ల అగ్ని

జ్వాలలు ఎగిసిపడుచుండెను. దూరము నుండి చూస్తున్న ప్రతి వ్యక్తిని అవి భయభ్రాంతికి గురి చేయుచుండెను. ఆ సందర్భమున ఖజాఅ తెగకు చెందిన మాబద్ నామము గల ఒక అన్యారాధకుడైన నాయకుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అయ్యెను. ఉహద్‌లో అమరులైన ముస్లిముల పట్ల సానుభూతి తెలిపి తన ప్రయాణము కొనసాగించెను. రెండవ రోజు మదీనా నుండి 40 మైళ్ల దూరాన వున్న రౌహా ప్రాంతమునకు అతడు చేరుకొనెను. అక్కడ ఖురైష్ సైన్యము విడిది చేసుకొని, మదీనాకు తిరిగి వెళ్ళుటకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు అతడు చూచెను. మాబద్ తక్షణమే అబూసుఫ్యాన్ వద్దకు వచ్చి ఇట్లనెను. నువ్వు చేస్తున్నదేమిటి? అల్లాహ్ ప్రమాణముగా! నేనిప్పుడే ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యమును హమ్‌రావుల్ అసద్‌లో చూచినాను. ఇంతటి వైభవమైన సైన్యమును నేనింతకు ముందు చూడలేదు. ఉహద్ పరాజయము వలన వారు ఉద్రేకముతో రగిలిపోతున్నారు. కనుక వారు మిమ్ములను చూడగానే నాశనం చేయుదురు. అబూసుఫ్యాన్ అతని సహచరులపై మాబద్ మాటల తీవ్ర ప్రభావము పడెను. కావున మదీనాకు వెళ్ళే ఆలోచనను విరమించుకొని సత్వరమే వారు మక్కా వైపు బయలు దేరిరి. ఖురైష్ సైన్యము పారిపోయిన సమాచారము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అందిన తర్వాత వారు అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలిపి ఇట్లనిరి. ఇది అల్లాహ్ తఆలా వైభవము. అల్లాహ్‌యే అవిశ్వాసులలో భయము పుట్టించెను.

ప్రస్తావించనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ అత్బ బిన్ రబీఅ. వీరు బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొను అనుగ్రహము పొందిరి. అల్లామా ఇబ్నె హజర్ అస్ఖలానీ ఇట్లు వ్రాసిరి. యర్మూక్ యుద్ధములో పాల్గొన్న నాయకులలో ఒకరి పేరు హజ్రత్ అత్బ బిన్ రబీఅ కూడ గలదు. యర్మూక్ యుద్ధము హిజ్రి 12-13 వ సం॥లో హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్హు ఖిలాఫత్ హయాంలో ఖాలిద్ బీన్ వలీద్ నాయకత్వములో జరిగెను. రోమ్ దేశ సైనికుల సంఖ్య సుమారు 2 లేదా రెండున్నర లక్షలుండెను. ముస్లిముల సంఖ్య 37 నుండి 46 వేల వరకుండెను. ఇస్లామీ సైన్యములోని సుమారు వెయ్యి మంది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ముఖమును సందర్శించిన వారుండిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో బదర్ యుద్ధములో పాల్గొన్న అనుచరులు వంద మంది యుండిరి. ఇరు పక్షముల మధ్య భీకర పోరు సంభవించెను. ఇంతలోనే మదీనాలో హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తఆలా అన్హు మృతి చెందిరి. కాని ఖాలిద్ బిన్ వలీద్ సైన్యమునకు ఈ సచామారము తెలుపలేదు. ముస్లిములు సాయంత్రము వరకు స్థిరత్వముతో యుద్ధము చేసినందున రోమ్ సైన్యము పారిపోవడం మొదలు పెట్టెను. ఈ యుద్ధములో లక్ష కంటే ఎక్కువ రోమ్ సైనికులు హతమైరి. మొత్తం మూడు వేల ముస్లిములు కూడ ఈ యుద్ధములో అమరులైరి. అమరులైన వారిలో హజ్రత్ ఇక్రమ బిన్ అబూజహెల్ కూడ యుండిరి. యర్మూక్ యుద్ధము తర్వాత ఇస్లామ్ సైనికులు ఎబిసీనియా అంతట చేరి కన్సరీన్, అన్తాకియా, జూమా, సర్‌మేన,తైజీన్, కోరస్, తల్‌అజార్, జలూక్, రబాన్ మొదలగు ప్రాంతాలను సునాయసంగా వశపరచుకొనిరి.

ఖుత్బా జిమా చివరలో హుజూరె అన్వర్ గౌ॥ మిర్జా అన్వర్ అహ్మద్ గారి భార్య గౌ॥ సబీహ బేగం గారు 90 సం॥ల వయసులో ఏప్రిల్ 30వ తేదీన మృతి చెందినారని తెలిపి, వారి సద్గుణములను ప్రస్తావించిరి. ✯ ✯ ✯

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.........................................................................

.........................................................................

.........................................................................